40 Questions • Answer Key

Q1 General Awareness

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రధానంగా ఈ క్రింది హక్కులలో దేనికి హామీ ఇస్తుంది?

A. సాంస్కృతిక మరియు విద్యా హక్కులు

B. రాజ్యాంగపరమైన పరిష్కారాల హక్కు

C. మత స్వేచ్ఛ ✓

D. చట్టం ముందు సమానత్వ హక్కు

Q2 General Awareness

ప్రపంచ సాంస్కృతిక విధానాలు మరియు సుస్థిరాభివృద్ధి సమావేశం - MONDIACULT 2025 ఏ నగరంలో జరిగింది?

A. మాడ్రిడ్, స్పెయిన్

B. బార్సిలోనా, స్పెయిన్ ✓

C. రోమ్, ఇటలీ

D. పారిస్, ఫ్రాన్స్

Q3 General Awareness

ఈ క్రింది వాటిలో, కేంద్రపాలిత ప్రాంతాలను రాష్ట్రపతి పరిపాలించాలని, వాటిని పర్యవేక్షించడానికి అడ్మినిస్ట్రేటర్‌ని నియమించవచ్చని భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌లో పేర్కొనబడింది?

A. ఆర్టికల్ 242

B. ఆర్టికల్ 240

C. ఆర్టికల్ 239 ✓

D. ఆర్టికల్ 241

Q4 General Awareness

ఈ క్రింది జానపద పాటలను, వాటి మూల రాష్ట్రాలతో జతపరచండి:

జానపద పాటలు మూల రాష్ట్రం

1. పాణిహరి(Panihari) a. పశ్చిమ బెంగాల్
2. ఖోంగ్జోమ్ పర్బా(Khongjom Parba) b. రాజస్థాన్
3. వానావున్(Wanawan) c. జమ్మూ & కాశ్మీర్
4. బౌల్(Baul) d. మణిపూర్

A. 1-d, 2-a, 3-c, 4-b

B. 1-a, 2-d, 3-b, 4-c

C. 1-b, 2-d, 3-c, 4-a ✓

D. 1-c, 2-d, 3-b, 4-a

Q5 General Awareness

52వ రాజ్యాంగ సవరణ చట్టం, 1985 ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం(Anti-Defection Law) క్రింద స్వతంత్ర MP అనర్హతను ఏ చర్య ఆకర్షిస్తుంది?

A. పార్టీ విప్ కు భిన్నంగా ఓటింగ్

B. ఎన్నిక తర్వాత ఏదైనా రాజకీయ పార్టీలో చేరడం ✓

C. సంకీర్ణ(కొయెలేషన్) ప్రభుత్వానికి మద్దతు

D. చర్చల సమయంలో తటస్థంగా ఉండటం

Q6 General Awareness

RTI చట్టం, 2005 కింద సమాచారాన్ని బహిర్గతం చేయకుండా మినహాయించడానికి ఈ క్రింది వాటిలో ఏది ఆధారం(గ్రౌండ్) కాదు?

A. భారతదేశం యొక్క సార్వభౌమాధికారం మరియు సమగ్రత

B. ప్రజా ప్రయోజనం(పబ్లిక్ ఇంటరెస్ట్) ✓

C. పార్లమెంటు హక్కుల ఉల్లంఘన

D. చర్చల రికార్డులతో సహా మంత్రిమండలి పత్రాలు

Q7 General Awareness

భారతదేశంలోని పెద్ద నగరాలలో తృతీయ రంగ కార్యకలాపాలలో అధిక నిష్పత్తిని ఎందుకు కలిగి ఉన్నాయి?

A. సారవంతమైన నేల కారణంగా

B. మైనింగ్ కార్యకలాపాల కారణంగా

C. నగరపరిధి మరియు సేవల డిమాండ్ కారణంగా ✓

D. ప్రాథమిక వనరుల కొరత కారణంగా

Q8 General Awareness

ఈ క్రింది సాంకేతిక పురోగతిలో ప్రారంభ లోహయుగంలో భారీ, తడి నేలల సాగుకు వీలు కల్పించింది ఏది ?

A. రాతి సూక్ష్మ పరికరాలు మరియు గీకే పనిముట్లు

B. కంచు ఉలిలు మరియు పారలు

C. రాగి కొడవళ్లు మరియు కత్తులు

D. ఇనుప నాగలి మొనలు మరియు గొడ్డళ్లు ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q9 General Awareness

"ఆపరేషన్ ట్విస్ట్"కు సంబంధించి, ఈ క్రింది ప్రకటనలలో ఏది సరైనది/ఏవి సరైనవి?

1. "ఆపరేషన్ ట్విస్ట్" అనేది ఒక దేశంలో వడ్డీ రేట్లను తగ్గించడం మరియు పెట్టుబడులను నియంత్రించడం కోసం సెంట్రల్ బ్యాంకులు ఉపయోగించే ఒక ద్రవ్య విధానం.
2. ఈ ఆపరేషన్ కింద, మార్కెట్‌లలోకి "ద్రవ్యత్వం"ను తీసుకురావడానికి, ప్రభుత్వ సెక్యూరిటీల రాబడులను RBI మార్చింది(ట్విస్ట్ చేసింది).
3. బహిరంగ మార్కెట్ చర్య (ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్)ల ద్వారా -స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక రెండూ - ప్రభుత్వ సెక్యూరిటీలను ఏకకాలంలో కొనడం మరియు అమ్మడం ద్వారా ఇది జరుగుతుంది.

ఈ క్రింద ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి, సరైన సమాధానాన్ని ఎంచుకోండి?

- A. 1, 2 మరియు 3 ✓
- B. 1 మరియు 3 మాత్రమే
- C. 1 మరియు 2 మాత్రమే
- D. 2 మరియు 3 మాత్రమే

Q10 General Awareness

ప్రింటర్ కంప్యూటర్ నుండి సమాచారాన్ని అందుకుని కాగితంపై హార్డ్ కాపీని ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రవర్తన ప్రింటర్‌ని ఒక _____ చేస్తుంది.

- A. నెట్‌వర్క్ డివైస్
- B. ప్రైమరీ మెమరీ
- C. ఇన్పుట్ డివైస్
- D. అవుట్పుట్ డివైస్ ✓

Q11 General Awareness

1987లో వెలువడిన ఏ నివేదిక అనంతరం 'సుస్థిరాభివృద్ధి' అనే భావన ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది?

- A. ఎర్త్ నివేదిక
- B. క్యోటో నివేదిక
- C. రియో నివేదిక
- D. బ్రంట్‌ల్యాండ్ నివేదిక ✓

Q12 General Awareness

బాయిల్ సూత్రం(Boyle's law) _____ మధ్య సంబంధాన్ని వివరిస్తుంది

- A. శక్తి మరియు ఘన పరిమాణం(వాల్యూమ్)
- B. ఘన పరిమాణం(వాల్యూమ్) మరియు ఉష్ణోగ్రత
- C. పీడనం మరియు ఉష్ణోగ్రత
- D. ఘన పరిమాణం(వాల్యూమ్) మరియు పీడనం ✓

Q13 General Awareness

జన్యుశాస్త్రంలో "పున్నెట్ స్క్వేర్"(Punnett square) యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి?

- A. "DNA ప్రతికృతి"ని విశ్లేషించడం
- B. జన్యు సంకరణ ఫలితాలను అంచనా వేయడం ✓
- C. క్రోమోజోమ్‌పై జన్యువు స్థానాన్ని గుర్తించడం
- D. ఒక వ్యక్తి యొక్క "దృశ్యరూపం"(phenotype)ను నిర్ణయించడం

Q14 General Awareness

క్రింది వాటిలో, తిరోగమన రుతుపవనాలు అని కూడా పిలవబడే రుతుపవన వ్యవస్థ ఏది?

- A. పురోగమన రుతుపవనాలు
- B. నైరుతి రుతుపవనాలు
- C. ఈశాన్య రుతుపవనాలు ✓
- D. పాశ్చాత్య అలజడులు

Q15 General Awareness

క్రీ.శ. 8వ శతాబ్దానికి చెందిన కాంచీపురంలోని కైలాసనాథ ఆలయ నిర్మాణంలో ప్రధానంగా ఉపయోగించిన పదార్థం ఏది?

- A. ఇసుక రాయి ✓
- B. ఇటుక
- C. గ్రానైట్
- D. మార్బుల్

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q16 General Awareness

ఈ క్రింది వారిలో ధ్యానపూరిత స్వభావానికి మరియు నెమ్మదిగా, అలంకారభరితమైన శైలి ద్వారా రాగం యొక్క సారాంశాన్ని పట్టుకోవడంపై దృష్టి సారించే కీర్తనలను స్వరపరిచినందుకు ప్రసిద్ధి చెందినవారు ఎవరు?

A. కుమారస్వామి కుట్టి
B. రామానుజ శ్రీనివాసని
C. త్యాగరాజ అయ్యంగార్
D. ముత్తుస్వామి దీక్షితార్ ✓

Q17 General Awareness

విండోస్ OSలో ఏ ఫైల్ రకాన్ని సిస్టమ్ ఫైల్‌గా వర్గీకరించే అవకాశం ఉంది?

A. .docx
B. .zip
C. .mp3
D. .dll ✓

Q18 General Awareness

2025లో జరిగిన ICC మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఎవరికి లభించింది ?

A. షెఫాలీ వర్మ ✓
B. స్మృతి మంధాన
C. హర్మన్‌ప్రీత్ కౌర్
D. దీప్తి శర్మ

Q19 General Awareness

భారతదేశం పాల్గొన్న సైనిక విన్యాసం 'తాలిస్మాన్ సాబ్రే', 2025 సైనిక విన్యాసాలకు నాయకత్వం వహించిన దేశం ఏది?

A. ఆస్ట్రేలియా ✓
B. యునైటెడ్ కింగ్ డమ్
C. కెనడా
D. రష్యా

Q20 General Awareness

క్రింది వాటిలో, భారతదేశంలో 1990లో ఏర్పడిన పారిశ్రామిక ఆర్థిక సంస్థ ఏది?

A. ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (IFCI)
B. ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ICICI)
C. స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SIDBI) ✓
D. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (IDBI)

Q21 General Awareness

2025 ఆగస్టు 27న, "ప్రపంచ వినియోగదారుల విశ్వాసం"(గ్లోబల్ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్) **వరుసగా రెండవ నెల కూడా మారకుండా, -0.1 పాయింట్ల వద్ద స్థిరంగా ఉందని** ఏ సూచిక నివేదించింది?

A. ఇప్సోస్(Ipsos) గ్లోబల్ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్ ✓
B. J.P. మోర్గాన్ గ్లోబల్ PMI కాంపోజిట్ ఇండెక్స్
C. UNDP మానవ అభివృద్ధి సూచిక స్కోరు
D. వరల్డ్ బ్యాంక్ గ్లోబల్ ఫైండెక్స్(Findex) డేటాబేస్

Q22 General Awareness

విండోస్ 11లో పాక్షిక పేర్లు(పార్షియల్ నేమ్స్)తో ఉన్న ఫైళ్ళ కోసం మీరు ఎలా సెర్చ్ చేస్తారు?

A. at the rate @
B. ampersand &
C. asterisk * ✓
D. dollar $

Q23 General Awareness

హరప్పా నాగరికత ప్రధానంగా రాగిని ఏ ప్రాంతం నుండి సేకరించింది ?

A. కర్ణాటక
B. మధ్యప్రదేశ్
C. రాజస్థాన్ ✓
D. తమిళనాడు

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q24 General Awareness

వెనిజులాలో ప్రజాస్వామ్య హక్కులను ప్రోత్సహించడంలో నిరంతర కృషికి మరియు నియంతృత్వం(dictatorship) నుండి ప్రజాస్వామ్యాని(democracy)కి న్యాయమైన మరియు శాంతియుత పరివర్తన కోసం కృషి చేసినందుకు ఈ క్రింది వ్యక్తులలో 2025 నోబెల్ శాంతి బహుమతిని పొందినవారు ఎవరు?

A. జువాన్ గైడో(Juan Guaidó)

B. డెల్సీ రోడ్రిగ్జ్(Delcy Rodríguez)

C. మేరీ E. బ్రంకో(Mary E. Brunkow)

D. మరియా కొరీనా మచాడో(Maria Corina Machado) ✓

Q25 General Awareness

మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో గదర్ పార్టీ చేపట్టిన విప్లవ ప్రయత్నం ప్రధానంగా ఎందుకు విఫలమైంది ?

A. బ్రిటిష్ గూఢచారుల జోక్యం మరియు అంతర్గత ద్రోహం

B. అంతర్జాతీయ మిత్రరాజ్యాల నుండి మద్దతు లేకపోవడం

C. సాయుధ విప్లవం పట్ల ప్రజల ఉదాసీనత ✓

D. భారత జాతీయ కాంగ్రెస్ నుండి బలమైన వ్యతిరేకత

Q26 General Awareness

CDలు మరియు DVDల వంటి ప్రధాన స్టోరేజ్ మీడియా ఆప్టికల్ సాంకేతికతను ఉపయోగిస్తాయి, అయితే HDDలు బిట్‌లను నిల్వ చేయడానికి _____ సాంకేతికతపై ఆధారపడతాయి.

A. లిక్విడ్ క్రిస్టల్

B. అయస్కాంత క్షేత్రం ✓

C. సాలిడ్-స్టేట్ మెమరీ

D. సెమీకండక్టర్ చిప్

Q27 General Awareness

ఈ క్రింది వాటిలో పుస్తకాలు మరియు వాటి రచయితల యొక్క **సరైనది కాని** జతను గుర్తించండి?

A. గీత గోవింద-జయదేవ గోస్వామి

B. పృథ్వీరాజ్ రాసో-చంద్ బర్దై

C. బాబర్ నామా – బాబర్

D. తుగ్లక్ నామా-అబుల్ ఫజల్ ✓

Q28 General Awareness

ఒక వస్తువును నేల నుండి పైకి లేపినప్పుడు, అది ఏ రకమైన శక్తిని నిల్వ చేసుకుంటుంది ?

A. విద్యుత్ శక్తి

B. ఉష్ణ శక్తి

C. స్థితి శక్తి ✓

D. గతి శక్తి

Q29 General Awareness

కణ ఆకారాన్ని నిర్వహించడానికి మరియు స్ట్రక్చరల్(నిర్మాణాత్మక) మద్దతును అందించడానికి బాధ్యత వహించే కణ కణాంగం ఏది?

A. గాల్జీ ఉపకరణం

B. కేంద్రకం

C. సైటోస్కెలిటన్ ✓

D. పెరాక్సిసోమ్ '

Q30 General Awareness

ఆత్మీయ సభకు సంబంధించి క్రింది వాటిలో తప్పు ప్రకటన ఏది?

A. ఆత్మీయ సభ 1824లో స్థాపించబడింది ✓

B. ఆత్మీయ సభ బ్రహ్మసమాజానికి పునాది వేసింది

C. ఆత్మీయ సభను రాజా రామ్ మోహన్ రాయ్ స్థాపించారు

D. ఆత్మీయ సభను కలకత్తాలో స్థాపించారు

Q31 General Awareness

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (PMMSY) ఏ సంవత్సరంలో ప్రారంభించబడింది?

A. 2018

B. 2020 ✓

C. 2022

D. 2016

Q32 General Awareness

మజ్ను షా క్రింది తిరుగుబాట్లలో దేనితో సంబంధం కలిగి ఉన్నారు?

A. ఫకీర్-సన్యాసి తిరుగుబాటు ✓

B. సంథాల్ తిరుగుబాటు

C. కోల్ తిరుగుబాటు

D. ఇండిగో(నీలిమందు) తిరుగుబాటు

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q33 General Awareness

2025లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, గ్రామ సభ లేదా ఇతర పంచాయతీ సమావేశాల ఆడియో/వీడియో రికార్డింగ్ల నుండి స్వయంచాలక నిర్మాణాత్మక మినిట్ ఒఫ్ మీటింగ్స్ (MoMs) రూపొందించడానికి భారత ప్రభుత్వం ఏ AI-పవర్డ్ టూల్‌ని ఆవిష్కరించింది?

- A. సభాసార్(SabhaSaar) ✓
- B. సభాసాదన్(SabhaSadan)
- C. గ్రామవివరన్(GramVivaran)
- D. గ్రామసత్వ(GramSattva)

Q34 General Awareness

భారతదేశంలో గోధుమ ప్రధానంగా ఏ రుతువుకు లేదా ఏ సీజన్‌కు చెందిన పంట?

- A. వర్షాకాలం ముందు
- B. రబీ ✓
- C. ఖరీఫ్
- D. జైద్

Q35 General Awareness

తీరప్రాంతాలలో సంభవించే ఉష్ణమండల తుఫానుల ప్రధాన విధ్వంసక శక్తి(బలం) ఏమిటి?

- A. అధిక ఉష్ణోగ్రత(High temperature)
- B. అల్ప వాతావరణ పీడనం(Low atmospheric pressure)
- C. నిరంతర వర్షపాతం(Continuous rainfall)
- D. తుఫాను ఉధృతి(Storm surge) ✓

Q36 General Awareness

2025 నాటికి భారతదేశంలోనే అతిపెద్ద సౌర విద్యుత్ పార్క్ (సోలార్ పార్క్) ఏది?

- A. కర్నూల్ అల్ట్రా మెగా సోలార్ పార్క్
- B. రేవా సోలార్ పార్క్
- C. పావగడ సోలార్ పార్క్
- D. భడ్లా సోలార్ పార్క్ ✓

Q37 General Awareness

పంటల ఒత్తిడి మరియు నీటి కొరతకు దారి తీస్తూ 2025 ఆగస్టులో, సాధారణం కంటే తక్కువ వర్షపాతాన్ని పొందిన రాష్ట్రాలు ఏవి?

- A. ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్
- B. రాజస్థాన్, హర్యానా, సిక్కిం, అస్సాం, మణిపూర్ మరియు త్రిపుర
- C. కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా మరియు గుజరాత్
- D. లడఖ్, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ మరియు ఈశాన్య ప్రాంతం ✓

Q38 General Awareness

డిసెంబర్ 2025లో, PNGRB సుంకం పునరుద్ధరణ(టారిఫ్ రీవ్యాంప్) అనునది నగర గ్యాస్ పంపిణీ (CGD) రవాణా ఖర్చులను సంవత్సరానికి ఎంత మేర(₹ లో) తగ్గిస్తుందని అంచనా వేయబడింది?

- A. 1,000 కోట్లు ✓
- B. 500 కోట్లు
- C. 2,000 కోట్లు
- D. 750 కోట్లు

Q39 General Awareness

ప్రభుత్వ విధాన ఆదేశిక సూత్రాలకు సంబంధించి, ఈ క్రింది వాటిలో ఏది సరిగ్గా జతపరచబడలేదు?

- A. అధికరణ 39A - సమాన న్యాయం మరియు ఉచిత న్యాయ సహాయం
- B. అధికరణ 43A - పరిశ్రమల నిర్వహణలో కార్మికుల భాగస్వామ్యం
- C. అధికరణ 40 - గ్రామ పంచాయతీల వ్యవస్థీకరణ
- D. అధికరణ 41 - పని విషయములో న్యాయమైన మరియు మానవీయ పరిస్థితులకు మరియు ప్రసూతి సహాయమునకి ఏర్పాటు ✓

Q40 General Awareness

ప్రాథమిక హక్కుల అమలు కోసం 'రిట్లను' జారీ చేసే అధికారం _____ ఉంది.

- A. జిల్లా న్యాయస్థానం మరియు హైకోర్టులు
- B. సెషన్ కోర్టు మరియు హైకోర్టులు
- C. సుప్రీంకోర్టు మరియు హైకోర్టులు ✓
- D. లోక్ అదాలత్ మరియు హైకోర్టులు

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

General Awareness

40 Questions • Answer Key

Q1 General Awareness

'పఢే భారత్ బఢే భారత్' (PBBB) పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

- A. 2014 ✓
- B. 2010
- C. 2018
- D. 2007

Q2 General Awareness

నవంబర్ 2025లో ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విలీనం చేసి, నైట్ షిఫ్ట్‌లతో సహా అన్ని సంస్థలలో మహిళలు పని చేయడానికి అనుమతించే నిబంధన అనేది ఈ క్రింది వాటిలో ఏ కోడ్ కిందకు వస్తుంది?

- A. వేతనాల కోడ్, 2019
- B. పారిశ్రామిక సంబంధాల కోడ్, 2020
- C. సామాజిక భద్రతా కోడ్, 2020
- D. వృత్తి భద్రత(ఆక్యుపేషనల్ సేఫ్టీ), ఆరోగ్యం మరియు వర్కింగ్ కండిషన్స్ కోడ్, 2020 ✓

Q3 General Awareness

కంప్యూటర్లలో హైబర్నేషన్ మోడ్ గురించి ఈ క్రింది వాటిలో సరైనది ఏది?

- A. మినిమం పవర్ ఉపయోగిస్తుంది ✓
- B. ఎక్స్‌ట్రీమ్ పవర్ ఉపయోగిస్తుంది
- C. సుప్రీం పవర్ ఉపయోగిస్తుంది
- D. మాగ్జిమం పవర్ ఉపయోగిస్తుంది

Q4 General Awareness

ఈ క్రింది వాటిలో పీఠిక ప్రధానంగా దేనిగా పనిచేస్తుంది?

- A. ఆర్థిక మార్గదర్శకాలు
- B. వివరణ(interpretation) కోసం మార్గదర్శక సూత్రం ✓
- C. రాజ్యాంగానికి ఒక షెడ్యూల్
- D. చట్టం యొక్క అమలు చేయదగిన భాగం

Q5 General Awareness

భారత సామాజిక-రాజకీయ ఉద్యమాలు మరియు వారి నాయకులకు సంబంధించి క్రింది వాటిలో తప్పు ప్రకటన ఏది?

- A. పూనా సర్వజనిక్ సభ మహాదేవ్ గోవింద్ రానాడేతో అనుబంధం కలిగి ఉంది.
- B. హోమ్ రూల్ లీగ్‌ను అరబిందో ఘోష్ స్థాపించారు. ✓
- C. ఆత్మగౌరవ ఉద్యమాన్ని E. V. రామస్వామి ప్రారంభించారు.
- D. అభినవ్ భారత్ సొసైటీని వినాయక్ దామోదర్ సావర్కర్ స్థాపించారు.

Q6 General Awareness

వాండివాష్(Wandiwash) యుద్ధం ఈ క్రింది వాటి మధ్య జరిగింది:

- A. బ్రిటిష్ మరియు ఫ్రెంచ్ ✓
- B. బ్రిటిష్ మరియు పోర్చుగీస్
- C. డచ్ మరియు పోర్చుగీస్
- D. పోర్చుగీస్ మరియు ఫ్రెంచ్

Q7 General Awareness

ఛత్తీస్‌గఢ్‌లోని "రౌత్ నాచా నృత్య రూపం" ద్వారా హిందూ మతంలోని ఏ అంశం ప్రతిబింబిస్తుంది?

- A. పార్వతి దేవి కథలు
- B. రాముడి ఇతిహాసాలు
- C. శ్రీకృష్ణుడి జ్ఞాపకాలు ✓
- D. శివుడి పురాణాలు

Q8 General Awareness

కొన్ని నిర్దిష్ట విషయాలలో ఒక రాష్ట్రానికి ఆదేశాలు ఇవ్వడానికి భారత ప్రభుత్వానికి ఏ రాజ్యాంగ నిబంధన అధికారం ఇస్తుంది?

- A. అధికరణం 265
- B. అధికరణం 248
- C. అధికరణం 256 ✓
- D. అధికరణం 262

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q9 General Awareness

1000 BCE కాలంలో సంకలనం చేయబడిన ఏ వేద గ్రంథం వివిధ దేవతలకు అంకితం చేయబడిన 1028 సూక్తాలను(hymns) కలిగి ఉంది?

A. యజుర్వేదం

B. ఋగ్వేదం ✓

C. అథర్వ వేదం

D. సామవేదం

Q10 General Awareness

రీసైకిల్ బిన్ ఎక్కడ ఉంటుంది?

A. కంట్రోల్ ప్యానెల్

B. స్టార్ట్ మెనూ

C. డెస్క్‌టాప్ ✓

D. టాస్క్‌బార్

Q11 General Awareness

రక్షణ మరియు అంతర్గత భద్రతా పరిశోధనలలో సహకారాన్ని బలోపేతం చేసేందుకు, 2025 డిసెంబర్ 22న రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (DRDO)తో అవగాహన ఒప్పందం (MoU) కుదుర్చుకున్న యూనివర్శిటీ ఏది?

A. సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ పోలీస్ స్టడీస్.

B. రాష్ట్రీయ రక్షా యూనివర్శిటీ. ✓

C. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ సెక్యూరిటీ స్టడీస్.

D. నేషనల్ డిఫెన్స్ యూనివర్శిటీ.

Q12 General Awareness

రాజ్యాంగంలోని 243Q అధికరణం ప్రకారం, గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతంగా మారుతున్న ప్రాంతం(ట్రాన్సిషనల్ ఏరియా) కోసం ఏర్పాటు చేయబడే మునిసిపాలిటీని(లెవల్ ఆఫ్ మునిసిపాలిటీ) _____ పిలుస్తారు.

A. నగర్ పంచాయత్ ✓

B. మునిసిపల్ కార్పొరేషన్

C. మునిసిపల్ కౌన్సిల్

D. టవున్ షిప్

Q13 General Awareness

మహిళలు మరియు పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక నిబంధనలు చేయడానికి రాష్ట్రానికి అధికారం ఇచ్చే ఆర్టికల్ ఏది?

A. ఆర్టికల్ 23 (2)

B. ఆర్టికల్ 15 (3) ✓

C. ఆర్టికల్ 19 (5)

D. ఆర్టికల్ 16 (2)

Q14 General Awareness

భారత రాజ్యాంగం ఏ సంవత్సరంలో తమిళ భాషకి శాస్త్రీయ(క్లాసికల్) భాషా హోదాను ఇచ్చింది?

A. 2003

B. 2002

C. 2005

D. 2004 ✓

Q15 General Awareness

టెక్స్ట్ త్వరగా కాపీ చేసి పేస్ట్ చేయడానికి ఏ జత కీబోర్డ్ షార్ట్ కట్స్ ఉపయోగిస్తారు?

A. Ctrl + F మరియు Ctrl + S

B. Ctrl + Tab మరియు Ctrl + S

C. Ctrl + C మరియు Ctrl + V ✓

D. Ctrl + F మరియు Ctrl + C

Q16 General Awareness

క్రింది వాటిలో, కానరీ కరెంట్(Canary Current) ఏ మహాసముద్రంలో సంభవిస్తుంది?

A. దక్షిణ మహాసముద్రం

B. అట్లాంటిక్ మహాసముద్రం ✓

C. హిందూ మహాసముద్రం

D. పసిఫిక్ మహాసముద్రం

Q17 General Awareness

అశోకుడు తన తండ్రి బిందుసారుడి పాలనలో ఏ ప్రాంతానికి వైస్రాయ్‌గా ఉండేవాడు?

A. తోసాలి

B. పాటలీపుత్ర

C. ఉజ్జయిని ✓

D. సౌరాష్ట్ర

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q18 General Awareness

భారతదేశ వ్యాప్తంగా జనవరి 25న ఓటర్ల గుర్తింపు మరియు ప్రజాస్వామ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 యొక్క అధికారిక థీమ్(ఇతివృత్తం) ఏమిటి?

A. సిటిజన్ ఫస్ట్, నేషన్ ఆల్వేస్

B. మై ఇండియా, మై వోట్ ✓

C. వోట్ ఫర్ ద డెమోక్రసీ

D. పవర్ టు ద పీపుల్

Q19 General Awareness

హిమాలయాలలోని కాశ్మీర్, కాంగ్రా మరియు కులు లోయలను చుట్టుముట్టిన(ఎన్కంపాస్) పర్వత శ్రేణి ఏది?

A. ఆరావళి

B. ఉన్నత హిమాలయాలు

C. నిమ్న హిమాలయాలు ✓

D. వింధ్య

Q20 General Awareness

ఏ నిర్మాణ అద్భుతానికి రాష్ట్రకూటులు(Rashtrakutas) ప్రధానంగా ప్రసిద్ధి చెందారు?

A. కోనార్క్ లోని కోనార్క్ సూర్య దేవాలయం

B. ఎల్లోరాలోని కైలాస ఆలయం ✓

C. బృహదీశ్వర ఆలయం

D. సాంచి స్థూపం

Q21 General Awareness

1950–51 నుండి 2016–17 వరకు GDPలో వ్యవసాయం వాటాలో ఏ ధోరణి గమనించబడింది?

A. గణనీయమైన తగ్గింపు ✓

B. తీక్షణ వృద్ధి మరియు శీఘ్ర పతనం

C. తిరిగి పుంజుకోవడంతో నిరంతర క్షీణత

D. హెచ్చుతగ్గులతో కూడిన మితమైన వృద్ధి

Q22 General Awareness

ఒక పదార్థం యొక్క స్థితి మార్పు సమయంలో బదిలీ చేయబడిన ప్రతి యూనిట్ ద్రవ్యరాశికి ఉష్ణ పరిమాణాన్ని ఏమంటారు?

A. గుప్తోష్ణం ✓

B. ప్రేరేపిత ఉష్ణం

C. ఉష్ణ వేడి(థర్మల్ హీట్)

D. విశిష్టోష్ణం

Q23 General Awareness

నవంబర్ 2025లో, గగన్‌యాన్ మిషన్ కోసం ISROకు మానవ-రేటెడ్ వికాస్ ఇంజిన్‌ను అందించిన కంపెనీ ఏది?

A. ISRO

B. భారత్ ఎలక్ట్రానిక్స్

C. HAL

D. గోద్రేజ్ ఏరోస్పేస్ ✓

Q24 General Awareness

2025లో, ఖతార్‌లోని దోహాలో జరిగిన FIFA ఉత్తమ ఫుట్‌బాల్ అవార్డులలో FIFA పురుషుల ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైనవారు ఎవరు?

A. కైలియన్ ఎంబాప్పే

B. ఎర్లింగ్ హాలండ్

C. ఉస్మానే డెంబెలే ✓

D. లియోనెల్ మెస్సీ

Q25 General Awareness

ఏ అగ్నిపర్వతం రకాన్ని దాని పొరల(లేయర్డ్) నిర్మాణం కారణంగా స్ట్రాటోవోల్కానో అని కూడా పిలుస్తారు?

A. ఫిషర్ అగ్నిపర్వతం

B. సిండర్ కోన్ అగ్నిపర్వతం

C. మిశ్రమ(కాంపొజిట్) అగ్నిపర్వతం ✓

D. షీల్డ్ అగ్నిపర్వతం

Q26 General Awareness

ఈ క్రింది ప్రాంతాలలో 1842లో బుందేలా తిరుగుబాటు జరిగిన ప్రాంతం ఏది ?

A. జబల్పూర్ ✓

B. సౌరాష్ట్ర

C. గంజాం

D. విజయనగరం

Q27 General Awareness

ఈ క్రింది వాటిలో అక్టోబర్ 2025లో 'సైబర్ సెక్యూరిటీ/సైబర్ క్రైమ్ ఒప్పందం'ను పర్యవేక్షించిన అంతర్జాతీయ సంస్థ ఏది?

A. నాటో (NATO)

B. ప్రపంచ బ్యాంకు

C. యునెస్కో (UNESCO)

D. ఐక్యరాజ్యసమితి ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q28 General Awareness

భారత రాజ్యాంగంలోని ఏ అధికరణలు (ఆర్టికల్స్) వాటి ప్రారంభ అమలు సమయంలో పౌరసత్వం గురించి వ్యవహరిస్తాయి?

A. అధికరణాలు 14 నుండి 24 వరకు

B. అధికరణాలు 12 నుండి 18 వరకు

C. అధికరణాలు 5 నుండి 11 వరకు ✓

D. అధికరణాలు 1 నుండి 4 వరకు

Q29 General Awareness

ఉస్తాద్ అహ్మద్ లాహోరి ఏ UNESCO ప్రపంచ వారసత్వ ప్రదేశానికి ప్రధాన వాస్తుశిల్పిగా(ఆర్కిటెక్ట్) ప్రసిద్ధి చెందారు?

A. హుమాయూన్ సమాధి, ఢిల్లీ

B. తాజ్ మహల్, ఆగ్రా ✓

C. ఫతేపూర్ సిక్రీ, ఆగ్రా

D. జైసల్మేర్ కోట, రాజస్థాన్

Q30 General Awareness

ఈ క్రింది జతలను పరిగణించండి:

అధికరణ నిబంధన

1. 63 భారత ఉప-రాష్ట్రపతి
2. 64 ఉప-రాష్ట్రపతి రాజ్యసభ ఎక్స్-అఫిషియో ఛైర్మన్(ex-officio Chairman of the Council of States)గా ఉంటారు.
3. 65 రాష్ట్రపతి లేనప్పుడు ఉప-రాష్ట్రపతి రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు.
4. 66 ఉప-రాష్ట్రపతి ఎన్నిక

పైన పేర్కొన్న జతలలో ఎన్ని సరిగ్గా జతపరచబడ్డాయి?

A. 1, 2, 3 మరియు 4 ✓

B. 1 మరియు 2 మాత్రమే

C. 1, 2 మరియు 3 మాత్రమే

D. 2, 3 మరియు 4 మాత్రమే

Q31 General Awareness

మనీలా హెంప్(జనపనార) _____ లో కనిపిస్తుంది.

A. ఫిలిప్పైన్స్ ✓

B. జపాన్

C. ఇండోనేషియా

D. మలేషియా

Q32 General Awareness

గ్రామీణ అనుసంధానాన్ని (కనెక్టివిటీని) పెంచడం ద్వారా గ్రామీణ పేదరికాన్ని తగ్గించే లక్ష్యంతో 2000 లో ప్రారంభించబడిన పథకం ఏది?

A. భారత్‌మాల పరియోజన

B. స్వర్ణజయంతి షహరీ రోజ్ గార్ యోజన

C. స్వర్ణజయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన

D. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన ✓

Q33 General Awareness

పుటాకార దర్పణం యొక్క నాభి మరియు ధ్రువం మధ్య ఒక వస్తువు ఉంచబడినపుడు, ఏర్పడు ప్రతిబింబం _____

A. మిథ్యా మరియు నిటారు ✓

B. మిథ్యా మరియు విలోమ

C. నిజ మరియు విలోమ

D. నిజ మరియు నిటారు

Q34 General Awareness

ఝుంఝును(Jhunjhunu) మరియు అల్వార్(Alwar) జిల్లాలు ఏ ఖనిజాల ఉత్పాదనకు ప్రసిద్ధి చెందాయి?

A. మైకా

B. బంగారం

C. బాక్సైట్

D. రాగి ✓

Q35 General Awareness

సాత్విక ఆహారంలో ప్రత్యేకంగా ఏ రకమైన ధాన్యాలను చేర్చుతారు ?

A. ఎర్ర బియ్యం మరియు పాలిష్ చేయని బియ్యం ✓

B. అధికంగా శుద్ధి చేసిన పిండి

C. చక్కెర కలిపిన బ్రేక్‌ఫాస్ట్ తృణధాన్యాలు

D. పాలిష్ చేసిన తెల్ల బియ్యం

Q36 General Awareness

స్ప్రెడ్‌షీట్ అప్లికేషన్లలోకి దిగుమతి చేసుకోగల స్ట్రక్చర్డ్ డేటాను నిల్వ చేయడానికి ఏ ఫైల్ రకం అత్యంత అనుకూలంగా ఉంటుంది?

A. .exe

B. .csv ✓

C. .png

D. .mp4

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q37 General Awareness

పరమాణు కేంద్రకం యొక్క ఆవిష్కరణ ఏ ప్రయోగం ద్వారా జరిగింది?

A. ఆయిల్ డ్రాప్ ప్రయోగం

B. గోల్డ్ ఫాయిల్ ప్రయోగం ✓

C. కెనాల్ రే ప్రయోగం

D. కాథోడ్ రే ప్రయోగం

Q38 General Awareness

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2025 (అక్టోబర్ 10) అంతర్జాతీయంగా మరియు భారతదేశంలో గమనించబడే ఏ ఇతివృత్త/ప్రచార సందేశంపై దృష్టిని సారించింది?

A. యువత మరియు శ్రేయస్సు(యూత్ ఆండ్ వెల్ బియింగ్)

B. సంరక్షణకు సార్వత్రిక హక్కు(యూనివర్సల్ రైట్ టూ కేర్)

C. ఉద్యోగంలో మానసిక ఆరోగ్యం(మెంటల్ హెల్త్ ఎట్ వర్క్)

D. మానవతా అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం(మెంటల్ హెల్త్ ఇన్ హ్యూమానిటేరియన్ ఎమర్జెన్సీస్) ✓

Q39 General Awareness

అంతర్జాతీయంగా వర్తకం చేయబడిన ఆహార వస్తువుల ప్రపంచ ధరలలో నెలవారీ హెచ్చుతగ్గులను పర్యవేక్షించే FAO ఆహార ధరల సూచిక (FAO Food Price Index FFPI), డిసెంబర్ 2025లో సగటున ఎన్ని పాయింట్లు సాధించింది?

A. 124.3 పాయింట్లు ✓

B. 120.5 పాయింట్లు

C. 128.6 పాయింట్లు

D. 130.1 పాయింట్లు

Q40 General Awareness

మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047 (MAKV 2047) కింద నౌకాశ్రయ ఆధునీకరణ మరియు సముద్ర మౌలిక సదుపాయాల విస్తరణ కోసం ఈ క్రింది ఓడరేవులలో ఏది గుర్తించబడలేదు?

A. పనాజీ పోర్ట్ ✓

B. పారాదీప్ పోర్ట్ అథారిటీ

C. దీనదయాళ్ పోర్ట్ అథారిటీ (కాండ్లా)

D. వి. ఓ. చిదంబరనార్ పోర్ట్ అథారిటీ (టుటికోరిన్)

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

General Awareness

40 Questions • Answer Key

Q1 General Awareness

గర్భగృహంలో చతుర్ముఖ (నాలుగు ముఖాల) విష్ణుమూర్తి విగ్రహం గల ఆలయం ఏది?

A. దశావతార ఆలయం, దేవగఢ్

B. బృహదీశ్వర ఆలయం, తంజావూరు

C. మీనాక్షి ఆలయం, మదురై

D. లక్ష్మణ ఆలయం, ఖజురహో ✓

Q2 General Awareness

2013లో రాఖీగర్హిలోని హరప్పా ప్రదేశానికి సంబంధించిన ప్రధాన పురావస్తు లేదా శాస్త్రీయ అధ్యయనాన్ని ఎవరు ప్రారంభించారు?

A. అమరేంద్ర నాథ్

B. ఆర్. ఎస్. బిష్ట్

C. వసంత్ షిండే ✓

D. బి. బి. లాల్

Q3 General Awareness

విండోస్ 11లో,.msi ఫైల్ ఎక్స్టెన్షన్ కలిగిన ఫైల్ ప్రధానంగా ఏ నిర్దిష్ట ఫంక్షన్ కోసం రూపొందించబడింది?

A. మల్టీమీడియా ఆడియో మరియు వీడియో స్ట్రీమ్లను ఎన్కోడింగ్ చేయడానికి

B. రాస్టర్ మరియు వెక్టర్ ఈమెజీలను ఎడిట్ చేయడానికి

C. సాఫ్ట్వేర్ అప్లికేషన్ల ఇన్స్టలేషన్ ఎగ్జిక్యూట్ చేయడానికి ✓

D. ఫార్మాట్ చేయబడిన టెక్స్ట్, ఈమేజ్ మరియు డాక్యుమెంట్ కంటెంట్ నిల్వ చేయడానికి

Q4 General Awareness

ఈ క్రింది వాటిలో అన్ని జీవులలో కనిపించే లక్షణం ఏది?

A. కదిలే సామర్థ్యం

B. పునరుత్పత్తి సామర్థ్యం ✓

C. ఎగరగల సామర్థ్యం

D. మాట్లాడే సామర్థ్యం

Q5 General Awareness

నర్మదా నదీ తీరంలో జరిగిన యుద్ధంలో హర్షవర్ధనుడిని ఓడించిన చాళుక్య రాజు ఎవరు ?

A. విక్రమాదిత్య I

B. పులకేసి II ✓

C. కీర్తివర్మన్ I

D. మంగలేషా

Q6 General Awareness

భారతదేశంలో "పత్తి సాగు"కు అత్యంత అనుకూలమైన నేల/మృత్తిక రకం ఏది?

A. ఎర్రమట్టి నేల

B. జేగురు (లేటరైట్) నేల

C. నల్ల రేగడి నేల ✓

D. ఒండ్రుమట్టి నేల

Q7 General Awareness

విస్తృతమైన మరియు సాంద్ర వ్యవసాయ వ్యవస్థల మధ్య ప్రధాన వ్యత్యాసం ఏమిటి?

A. యంత్రాల రకం

B. ఉపయోగించిన నీటిపారుదల

C. విత్తనాల పరిమాణం

D. ప్రతి ల్యాండ్ యూనిట్కు ఉత్పత్తి ✓

Q8 General Awareness

మరియా విండోస్ 11 ప్రారంభమైనప్పుడు దానికదే అమలు అయ్యే స్టార్టప్ ప్రోగ్రామ్లు మరియు సేవలను మరియా నిర్వహించాలనుకుంటుంది. ఈ ప్రయోజనం కోసం డెడికేటెడ్ "స్టార్టప్" మరియు "సర్వీసెస్" టాస్క్ను ఏ విండోస్ యుటిలిటీ అందిస్తుంది?

A. MSకాన్ఫిగ్(MSConfig) ✓

B. డిస్క్ క్లీన్అప్

C. సిస్టమ్ రీస్టోర్

D. విండోస్ డిఫెండర్

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q9 General Awareness

1992 నాటి 74వ సవరణ చట్టానికి సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిశీలించండి.
1. ఇది భారత రాజ్యాంగానికి కొత్త భాగం IX-A ను జోడించింది.
2. ఈ చట్టం రాజ్యాంగానికి కొత్త 10వ షెడ్యూల్ ని కూడా జోడించింది.
3. రాంజ్యాంగానికి ప్రతి రాష్ట్రంలో మూడు రకాల మునిసిపాలిటీల ఏర్పాటుకు ఈ చట్టం వీలు కల్పిస్తుంది.
4. ఇది ఆర్టికల్స్ 243-P నుండి 243-ZG వరకు నిబంధనలను కలిగి ఉంటుంది.
పైన పేర్కొన్న ప్రకటనలలో ఏవి సరైనవి?

A. 2 మరియు 4 మాత్రమే
B. 1,3, మరియు 4 మాత్రమే ✓
C. 2 మరియు 3 మాత్రమే
D. 1,2 మరియు 3 మాత్రమే

Q10 General Awareness

ఈ క్రింది రాష్ట్రాలలో 2011 జనగణన ప్రకారం, అత్యంత తక్కువ జనసాంద్రత కలిగిన రాష్ట్రం ఏది?

A. మిజోరం
B. రాజస్థాన్
C. అరుణాచల్ ప్రదేశ్ ✓
D. అస్సాం

Q11 General Awareness

వేర్ల నుండి పత్రాలకు నీటిని రవాణా చేయడానికి ఏ మొక్క కణజాలం బాధ్యత వహిస్తుంది?

A. పోషక కణజాలం
B. దారువు ✓
C. బాహ్య చర్మం
D. వల్కలం

Q12 General Awareness

GFRA 2025 ప్రకారం, మొత్తం అటవీ విస్తీర్ణంలో భారతదేశం యొక్క ప్రపంచ ర్యాంక్ ఎంత ?

A. 6వ
B. 9వ ✓
C. 12వ
D. 15వ

Q13 General Awareness

2025 మే నాటికి, పియూష్ గోయల్ ఏ భారత కేంద్ర మంత్రిత్వ శాఖను నిర్వహిస్తున్నారు?

A. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ✓
B. నైపుణ్య అభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ
C. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
D. కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ

Q14 General Awareness

ఎలక్ట్రాన్‌ను కనుగొన్న ఘనత ఎవరికి దక్కుతుంది?

A. ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్
B. మేరీ క్యూరీ
C. J. J. థామ్సన్ ✓
D. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

Q15 General Awareness

ఈ క్రింది అంశాలలో ప్రపంచ పోలియో దినోత్సవం 2025 కోసం జరిగిన ప్రపంచవ్యాప్త కార్యక్రమాలకు ఏవి మార్గనిర్దేశం చేశాయి?

A. ఆరోగ్యకరమైన బిడ్డ మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం టీకాలు
B. పోలియోని అంతం చేయండి: ప్రతి బిడ్డ, ప్రతి టీకా, ప్రతిచోటా ✓
C. ఒకేసారి వ్యాధుల నుండి పిల్లలను రక్షించడం
D. దేశవ్యాప్తంగా అన్ని వయసుల వారికి టీకాలు వేయడం

Q16 General Awareness

ఒకవేళ దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించినందుకు భారత ప్రభుత్వం ఒక వ్యక్తి పౌరసత్వాన్ని రద్దు చేస్తే, ఏ రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధన అలా చేసే అధికారాన్ని ఇస్తుంది?

A. రాజ్యాంగంలోని ఆర్టికల్ 11
B. పౌరసత్వ చట్టం, 1955 లోని సెక్షన్ 6A
C. రాజ్యాంగంలోని ఆర్టికల్ 5
D. పౌరసత్వ చట్టం, 1955 లోని సెక్షన్ 10 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q17 General Awareness

మానవుల లాగా కాకుండా, రోజంతా ఒకే పనిని రిపీట్ చేసేటప్పుడు కంప్యూటర్ అలసట లేదా విసుగు చెందదు. ఇది ఏ లక్షణాన్ని చూపిస్తుంది?

A. వేగం(స్పీడ్)

B. బహుముఖ ప్రజ్ఞ(వెర్సటాలిటీ)

C. తెలివితేటలు(ఇంటెలిజెన్స్)

D. పట్టుదల(డిలిగెన్స్) ✓

Q18 General Awareness

భారత రాజ్యాంగంలోని భాగం II లోని ఏ నిబంధన, రాజ్యాంగం అమలులోకి వచ్చిన సమయంలో, తల్లిదండ్రులలో ఎవరైనా ఒకరు భారతదేశంలో జన్మించడం ప్రాతిపదికన పౌరసత్వాన్ని నిర్వచిస్తుంది?

A. అధికరణం 5 ✓

B. అధికరణం 6

C. అధికరణం 9

D. అధికరణం 8

Q19 General Awareness

భారతదేశంలో మొదటి "ఇ-లోక్ అదాలత్" ఏ సంవత్సరంలో జరిగింది?

A. 2016

B. 2012

C. 2014

D. 2020 ✓

Q20 General Awareness

2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణకు సంబంధించి కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్రకటించిన ముఖ్యమైన మైలురాయి ఏది?

A. "ఒకే దేశం, ఒకే లక్ష్యం: ప్లాస్టిక్ కాలుష్యానికి చరమగీతం" ప్రారంభం(Launch of "One Nation, One Mission: End Plastic Pollution") ✓

B. 'నాన్-అటైన్‌మెంట్' నగరాల నిర్మూలన(Elimination of non-attainment cities)

C. దేశవ్యాప్తంగా అన్నీ సింగిల్ యూజ్ ప్లాస్టిక్లపై నిషేధం(Ban on all single-use plastics nationwide)

D. బొగ్గు ఆధారిత ప్లాంట్ల మూసివేత(Closure of coal plants)

Q21 General Awareness

2025లో, అక్టోబర్ 28న విండ్సర్ కాజిల్‌లో జరిగిన పదవీ విరమణ వేడుకలో అధికారికంగా 'నైట్(knighted)'గా గౌరవించబడిన ఇంగ్లాండ్ క్రికెటర్ ఎవరు?

A. జో రూట్

B. స్టువర్ట్ బ్రాడ్

C. అలిస్టర్ కుక్

D. జేమ్స్ ఆండర్సన్ ✓

Q22 General Awareness

భారతదేశంతో భూ సరిహద్దును పంచుకుంటున్న ఏకైక ASEAN దేశంగా ఉండటం ద్వారా ఈ క్రింది దేశాలలో ASEAN ప్రాంతానికి భారతదేశానికి ప్రవేశ ద్వారం(గేట్ వే)గా పనిచేసే దేశం ఏది?

A. నేపాల్

B. మయన్మార్ ✓

C. భూటాన్

D. బంగ్లాదేశ్

Q23 General Awareness

2025లో ప్రపంచ మీథేన్ ఉద్గారాలలో వేగవంతమైన పెరుగుదలను మరియు వాతావరణ మార్పులను పరిష్కరించడానికి అత్యవసర చర్య తీసుకోవలసిన అవసరాన్ని ఎత్తిచూపుతూ జరిగిన COP30 శిఖరాగ్ర సమావేశంలో విడుదల చేసిన నివేదిక ఏది?

A. అంతర్జాతీయ గ్రీన్‌హౌస్ గ్యాస్ అసెస్‌మెంట్ రిపోర్ట్ 2025

B. గ్లోబల్ మీథేన్ స్టేటస్ రిపోర్ట్ 2025 ✓

C. గ్లోబల్ క్లైమేట్ మిటిగేషన్ ఔట్‌లుక్ రిపోర్ట్ 2025

D. ప్రపంచవ్యాప్త వాతావరణ కాలుష్య ధోరణుల నివేదిక 2025

Q24 General Awareness

తటస్థీకరణ చర్య కొరకు సాధారణ పద సమీకరణాన్ని ఏ ఎంపిక సరిగ్గా పూర్తి చేస్తుంది ?

క్షారం + ఆమ్లం →_____ + _____

A. మెటల్ + కార్బన్ డయాక్సైడ్

B. లోహం + నీరు

C. లవణం + నీరు ✓

D. లవణం + కార్బన్ డయాక్సైడ్

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q25 General Awareness

ఈ క్రింది సాంఘిక సంస్కర్తలలో ఎవరు 1924లో 'బహిష్కృత హితకారిణి సభ'(Bahishkrit Hitakarini Sabha)ను స్థాపించారు?

- A. బి. ఆర్. అంబేద్కర్ ✓
- B. జ్యోతిరావు ఫూలే
- C. జవహర్లాల్ నెహ్రూ
- D. బాబా ఆమ్టే

Q26 General Awareness

టైగా రకం ప్రాంతం ఏ ప్రధాన సహజ ప్రాంతంగా ఉత్తమంగా వర్ణించబడింది ?

- A. చల్లని సమశీతోష్ణ గడ్డిమైదాన ప్రాంతం
- B. భూమధ్యరేఖ లోతట్టు ప్రాంతం
- C. చల్లని ఎడారుల ప్రాంతం
- D. శంఖాకార అటవీ ప్రాంతం ✓

Q27 General Awareness

'ప్రధాన్ మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన'అనే ఎంప్లాయ్మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (ELI) పథకాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన సంవత్సరం ఏది?

- A. 2018
- B. 2015
- C. 2021
- D. 2025 ✓

Q28 General Awareness

బెంగాల్‌లో బ్రిటిష్ రాజకీయ నియంత్రణకు దారితీసిన మరియు భారతదేశంలో బ్రిటిష్ విస్తరణకు బాటలు వేసిన ఒక మలుపుగా ఏ యుద్ధాన్ని భావిస్తారు?

- A. వాండివాష్ యుద్ధం
- B. ప్లాసీ యుద్ధం ✓
- C. మూడవ కర్ణాటక యుద్ధం
- D. బక్సర్ యుద్ధం

Q29 General Awareness

గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన అంశం ఏమిటి?

- A. విదేశీ వాణిజ్య సంబంధాల మెరుగుదల
- B. ఆర్థిక వృద్ధి మరియు సామాజిక న్యాయం ✓
- C. మహానగర ప్రాంతాల అభివృద్ధి
- D. పారిశ్రామిక మండలాల విస్తరణ

Q30 General Awareness

2025 నవంబర్ 13 న జాతీయ ఉద్యానవనాలు మరియు వన్యప్రాణుల అభయారణ్యాల సమీపంలో గనుల తవ్వకానికి సంబంధించి సుప్రీంకోర్టు ఎలాంటి చర్య తీసుకుంది?

- A. ఒక కిలోమీటరు పరిధిలో మైనింగ్ కార్యకలాపాలు నిషేధించబడ్డాయి. ✓
- B. ఎక్కడైనా మైనింగ్ కార్యకలాపాలకు అనుమతి ఇచ్చింది
- C. రక్షణ ప్రాంతాన్ని 0.5 kmకి తగ్గించింది.
- D. పరిమితులతో మైనింగ్‌కు అనుమతి ఇవ్వబడింది

Q31 General Awareness

1991లోని సంపద పన్ను(వెల్త్ టాక్స్)కు సంబంధించి, పన్ను సంస్కరణల కమిటీ(Tax Reforms Committee) ఏమి సిఫార్సు చేసింది?

- A. బహుమతి పన్ను(గిఫ్ట్ టాక్స్) తొలగింపు
- B. ఎస్టేట్ సుంకం(డ్యూటీ) పునర్నిర్మాణం
- C. సంపద పన్ను రద్దు ✓
- D. ఆస్తి పన్ను హేతుబద్ధీకరణ

Q32 General Awareness

ప్రసిద్ధ చరిత్రకారుడు అమీర్ ఖుస్రో ఒక నిర్దిష్ట భాష గురించి 'సామాన్యులకు అది తెలియదు, బ్రాహ్మణులకు మాత్రమే తెలుసు' ('common people do not know it, only the Brahmanas do') అని అన్నారు. ఈ క్రింది భాషలలో చరిత్రకారుడు ఏ భాష గురించి మాట్లాడాడు?

- A. హిందు
- B. ఉర్దూ
- C. సంస్కృతం ✓
- D. పల్లి

Q33 General Awareness

భారతదేశ ఆర్థిక ప్రవాహాన్ని వివరించడానికి బ్రిటిష్ అధికారిక వనరుల నుండి సాక్ష్యాలను సంకలనం చేసిన "పావర్టీ అండ్ అన్-బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా" అనే పుస్తకాన్ని రచించినవారు ఎవరు?

- A. దాదాభాయ్ నౌరోజీ ✓
- B. గోపాల కృష్ణ గోఖలే
- C. R. C. దత్
- D. M. G. రానాడే

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q34 General Awareness

ఉత్తర ప్రదేశ్ లోని ఏ జానపద సంగీత రూపాన్ని సాంప్రదాయకంగా రుతుపవనాల కాలంలో మహిళలు పాడతారు?

- A. కజ్రి ✓
- B. భటియాలి
- C. లావణి
- D. మాంగ్

Q35 General Awareness

ఫిబ్రవరి 1, 2026న లాస్ ఏంజిల్స్‌లో నిర్వహించిన 68వ వార్షిక గ్రామీ అవార్డులలో ఉత్తమ నూతన కళాకారులు(Best New Artist)గా ఈ క్రింది వారిలో ఎవరు సత్కరించబడ్డారు?

- A. లియోన్ థామస్(Leon Thomas)
- B. అడిసన్ రే(Addison Rae)
- C. ఒలివియా డీన్(Olivia Dean) ✓
- D. లోలా యంగ్(Lola Young)

Q36 General Awareness

BIOS సంక్షిప్తీకరణ:

- A. బైనరీ ఇన్‌పుట్/అవుట్‌పుట్ స్టోరేజ్
- B. బేసిక్ ఇంటర్నల్ అవుట్‌పుట్ సాఫ్ట్‌వేర్
- C. బేసిక్ ఇన్‌పుట్/అవుట్‌పుట్ సిస్టమ్ ✓
- D. బోర్డ్ ఇన్ఫర్మేషన్ ఆపరేటింగ్ సెటప్

Q37 General Awareness

ఈ క్రింది వాటిలో హరియాణ జానపద పాటలను సాధారణంగా ఏ పేరుతో పిలుస్తారు?

- A. భండ్
- B. బౌల్
- C. బిహు
- D. రాగానిస్ ✓

Q38 General Awareness

పౌరసత్వ సవరణ చట్టం, 2019, పాకిస్తాన్ లేదా ఆఫ్ఘనిస్తాన్ లేదా బంగ్లాదేశ్ నుండి 2014 డిసెంబర్ 31 కి ముందు భారతదేశంలోకి ప్రవేశించిన ఏ వర్గాలకు చెందిన వ్యక్తులకు పౌరసత్వాన్ని అందిస్తుంది?

- A. హిందూ, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ, క్రిస్టియన్ ✓
- B. ముస్లిం, క్రిస్టియన్, పార్సీ, సిక్కు
- C. హిందూ, ముస్లిం, జైన, పార్సీ
- D. సిక్కు, క్రిస్టియన్, హిందూ, జైనులు మాత్రమే

Q39 General Awareness

గ్రహం యొక్క అయస్కాంత క్షేత్రాన్ని ఉత్పత్తి చేయడంలో భూమి యొక్క ఏ లేయర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది?

- A. మాంటిల్
- B. అంతర్గత కోర్
- C. బాహ్య కోర్ ✓
- D. క్రస్ట్

Q40 General Awareness

డిసెంబర్ 2025లో, ప్రస్తుతం ఉన్న ఏ చట్టాన్ని, రోజ్గార్ మరియు ఆజీవికా మిషన్ (గ్రామీణ్) (VB-G RAM G) బిల్లు, 2025 కోసం వికసిత్ భారత్-గ్యారెంటీ భర్తీ చేయడానికి ప్రయత్నిస్తుంది?

- A. బీమా చట్టం, 1938
- B. జీవిత బీమా సంస్థ చట్టం, 1956
- C. బీమా నియంత్రణ మరియు అభివృద్ధి అథారిటీ చట్టం, 1999
- D. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

General Awareness

40 Questions • Answer Key

Q1 General Awareness

క్రింది వాటిలో, ఆర్టికల్ 51లో లేనిది ఏది?

A. దేశాల మధ్య న్యాయమైన, గౌరవప్రదమైన సంబంధాలు

B. అంతర్జాతీయ శాంతి మరియు భద్రతను ప్రోత్సహించడం

C. భారతదేశంలోని అడవులు మరియు వన్యప్రాణుల రక్షణ ✓

D. అంతర్జాతీయ చట్టం మరియు ఒప్పంద బాధ్యతలకు గౌరవం

Q2 General Awareness

కుతుబ్-ఉద్-దీన్ ఐబక్ ద్వారా ఏ 13వ శతాబ్దం 1193 CE స్మారక చిహ్నం నిర్మించబడింది?

A. ఎర్ర కోట

B. జామా మసీదు

C. కుతుబ్ మినార్ ✓

D. క్వావతుల్ ఇస్లాం మసీదు

Q3 General Awareness

భారత కేంద్ర బడ్జెట్లో (2025 ఫిబ్రవరి 1న సమర్పించిన), బీమా రంగంలో ఎఫ్ డి ఐ (FDI) పరిమితిని 74 % నుండి ఏ స్థాయికి (నిర్దిష్ట షరతులకు లోబడి) పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది?

A. 49 %

B. 100 % ✓

C. 90 %

D. 80 %

Q4 General Awareness

భారతదేశంలోని ఏ జాతీయ ఉద్యానవనం దాని ప్రత్యేకమైన మడ అడవుల పర్యావరణ వ్యవస్థ కోసం 1987 నుండి UNESCO ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించబడింది?

A. గిర్ నేషనల్ పార్క్

B. కాజీరంగా నేషనల్ పార్క్

C. సుందర్బన్స్ నేషనల్ పార్క్ ✓

D. జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్

Q5 General Awareness

2026 సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాలలో పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన డాక్టర్ బుద్రి తాటి(Budhri Tati) ఏ రంగానికి చెందినవారు?

A. వాణిజ్యం మరియు పరిశ్రమలు

B. సైన్స్ అండ్ ఇంజనీరింగ్

C. సాహిత్యం మరియు విద్య

D. సామాజిక సేవ ✓

Q6 General Awareness

టాస్క్ మేనేజర్‌లోని క్రింది ట్యాబ్‌లలో CPU మరియు మెమరీ యూసేజ్ గ్రాఫ్‌లను ఏది చూపుతుంది?

A. డిటెయిల్స్

B. స్టార్ట్‌అప్

C. పెర్ఫార్మెన్స్ ✓

D. యూజర్స్

Q7 General Awareness

భారతదేశంలో లైసెన్స్ లేని తయారీ కార్యకలాపాల కోసం 1991లో ప్రవేశపెట్టబడిన ప్రాథమిక చర్య ఏమిటి?

A. పారిశ్రామిక వ్యవస్థాపకుల మెమోరాండా

B. ప్రత్యేక ఆర్థిక దాఖలు ధృవీకరణ పత్రం

C. వ్యవస్థాపకుల(Entrepreneurial) క్లియరెన్స్ ఫారం ✓

D. ప్రాజెక్ట్ అప్రూవల్ లైసెన్స్

Q8 General Awareness

కిరణజన్య సంయోగక్రియ సమయంలో కాంతి శక్తిని సంగ్రహించడానికి మొక్కలలో కనిపించే ఆకుపచ్చ వర్ణద్రవ్యం ఏది?

A. హిమోగ్లోబిన్

B. గ్లూకోజ్

C. క్లోరోఫిల్ ✓

D. ఇన్సులిన్

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q9 General Awareness

మార్పుకు లోనయ్యే కాండం, చదునుగా మారి, కిరణజన్య సంయోగక్రియ బాధ్యతను నిర్వర్తించడానికి పత్రంకి బదులుగా క్లోరోఫిల్(పత్రహరితం)ను మోసుకెళుతుంది, దీనిని _____ అంటారు.

A. ముళ్ళు

B. రైజోమ్(కొమ్ము)

C. స్టోలన్

D. క్లాడోడ్(పత్రాభకాండం) ✓

Q10 General Awareness

ఉష్ణమండల ప్రాంతాల నుండి వెచ్చని నీటిని రవాణా చేయడం ద్వారా పశ్చిమ ఐరోపా వాతావరణాన్ని నియంత్రించడానికి ప్రధానంగా బాధ్యత వహించే సముద్ర ప్రవాహం ఏది ?

A. కానరీ కరెంట్

B. ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్ ✓

C. ఓయషియో కరెంట్

D. హంబోల్ట్ కరెంట్

Q11 General Awareness

విండోస్ 11 టాస్క్ మేనేజర్‌లోని ఏ ట్యాబ్, రన్నింగ్ అప్లికేషన్ యొక్క ప్రయారిటీని మార్చడానికి యూజరుని అనుమతిస్తుంది?'

A. యుసర్స్

B. పెర్ఫార్మెన్స్

C. డీటైల్స్ ✓

D. స్టార్టప్

Q12 General Awareness

చాలా విండోస్ అప్లికేషన్లలో Ctrl + Y యొక్క ప్రాథమిక విధి ఏమిటి?

A. ప్రీవియస్ ఐటంని పేస్ట్ చేయడం

B. లాస్ట్ యాక్షన్‌ను ఆన్‌డూ(Undo) చేయడం

C. చివరగా ఆన్‌డన్(last undone) యాక్షన్‌ను రీడూ(Redo) చేయడం ✓

D. సెలెక్ట్ చేసిన టెక్ట్‌ని కాపీ చేయడం

Q13 General Awareness

ప్రపంచంలో మరెక్కడా కనిపించని అనేక జాతులతో సహా, భూమిపై తెలిసిన మొత్తం జీవవైవిధ్యంలో 10% కంటే ఎక్కువ వాటా కలిగి ఉన్న నదీ పరివాహక ప్రాంతం(బేసిన్) ఏది?

A. అమెజాన్ బేసిన్ ✓

B. డాన్యూబ్ బేసిన్

C. మిస్సిస్సిప్పి బేసిన్

D. నైలు బేసిన్

Q14 General Awareness

1948లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం జాతీయ క్రీడలకు ఏ నగరం ఆతిథ్యం ఇచ్చింది?

A. ఢిల్లీ

B. కోల్‌కతా

C. చెన్నై

D. లక్నో ✓

Q15 General Awareness

"సరళీకరణ" అనంతర కాలం(పోస్ట్ లిబరలైజేషన్)లో, వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ ఏ నిర్మాణాత్మక కారకం వల్ల అసమర్థంగా మిగిలిపోయింది?

A. ఉత్పత్తుల అతి-కార్పొరేటీకరణ

B. ఎగుమతులపై పూర్తి నియంత్రణ సడలింపు

C. బలహీనమైన APMC సంస్కరణల(రిఫార్మ్) అమలు ✓

D. ఏకరీతి E-NAM స్వీకరణ

Q16 General Awareness

2025లో వర్గీకరణ మరియు చికిత్స ఫలితాలను మెరుగుపరచడానికి అణు స్థాయిలో క్యాన్సర్‌ను విశ్లేషించిన భారతీయ శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన AI-పవర్డ్ డయాగ్నస్టిక్ మోడల్ ఏది?

A. జీన్ మ్యాప్ అధునాతన మాలిక్యులర్ ఆంకాలజీ ప్లాట్‌ఫామ్

B. బయోస్కాన్ AI-ఆధారిత కణితి వర్గీకరణ నమూనా

C. ఆంకోమార్క్(OncoMark) AI-పవర్డ్ క్యాన్సర్ డయాగ్నొస్టిక్ మోడల్ ✓

D. ట్యూమర్‌ట్రాక్ ఇంటెలిజెంట్ క్యాన్సర్ విశ్లేషణ వ్యవస్థ

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q17 General Awareness

ఈ క్రింది ప్రాథమిక విధులలో శాస్త్రీయ మరియు సాంస్కృతిక విలువల రక్షణ మరియు ప్రోత్సాహానికి సంబంధించినది **కానిది** ఏది?

A. మన మిశ్రమ సంస్కృతి యొక్క గొప్ప వారసత్వాన్ని విలువైనదిగా భావించి, పరిరక్షించడం

B. వ్యక్తిగత మరియు సామూహిక కార్యకలాపాల యొక్క అన్ని రంగాలలో శ్రేష్ఠత కోసం కృషి చేయడం

C. ప్రజా ఆస్తులను భద్రపరచడం మరియు హింసను విడిచిపెట్టడం ✓

D. శాస్త్రీయ దృక్పథం, మానవతావాదం మరియు విచారణ మరియు సంస్కరణ స్ఫూర్తిని అభివృద్ధి చేయడం

Q18 General Awareness

సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (CAT) కి సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిశీలించి, ఏది/ఏవి సరైనదో/సరైనవో ఎంచుకోండి.

1. ప్రభుత్వ ఉద్యోగుల నియామకం మరియు సేవా నిబంధనలకి సంబంధించిన అంశాలలో ఇది వాస్తవ అధికార పరిధిని కలిగి ఉంటుంది.
2. రక్షణ దళాల సభ్యులు, సుప్రీంకోర్టు అధికారులు మరియు పార్లమెంటరీ సిబ్బంది కూడా కవర్ చేయబడతారు.
3. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు ఆధారంగా CAT సభ్యులను నియమిస్తారు.

A. 1 మాత్రమే ✓

B. 1 మరియు 2 మాత్రమే

C. 4 మాత్రమే

D. 2 మరియు 3 మాత్రమే

Q19 General Awareness

సూక్ష్మ శిలాయుగ సాధనాలు మరియు వేట-సేకరణ సమూహాల ఆధారాలకు ప్రసిద్ధి చెందిన గుజరాత్ లోని లాంగ్నాజ్ పురావస్తు ప్రదేశం, భారతదేశంలోని ఏ చరిత్రపూర్వ సాంస్కృతిక దశతో ముడిపడి ఉంది?

A. కాంస్య శిలాయుగ సంస్కృతి

B. ప్రాచీన శిలాయుగ సంస్కృతి

C. నవీన శిలాయుగ సంస్కృతి

D. మధ్యశిలాయుగ సంస్కృతి ✓

Q20 General Awareness

భారతదేశాన్ని సందర్శించి, ఇక్కడి సంస్కృతిని అభ్యసించిన తర్వాత అల్-బిరూని(Al-Biruni) రచించిన పుస్తకం ఏది?

A. చాహర్ మకాలా

B. కిరాన్ యుస్ సాదైన్

C. కితాబ్-ఉల్-హింద్ ✓

D. బాబర్నామా

Q21 General Awareness

ఒక వస్తువు చలనంలో ఉన్నప్పటికీ, ఏ భౌతిక రాశి విలువ శూన్యం కావచ్చు?

A. వడి

B. వేగం

C. దూరం

D. స్థానభ్రంశం ✓

Q22 General Awareness

క్రింది వాటిలో, రంపా తిరుగుబాటుకు సంబంధించి సరైనది కానిది ఏది?

A. ఇది ప్రస్తుత మహారాష్ట్రలో జరిగింది ✓

B. ఇందులో గెరిల్లా యుద్ధ వ్యూహాల వాడకం ఉండేది

C. ఇది అటవీ చట్టాలకు మరియు రుణదాతలకు వ్యతిరేకం

D. దీనికి అల్లూరి సీతారామ రాజు నాయకత్వం వహించారు

Q23 General Awareness

పర్యాటకం ఏ రకమైన కార్యకలాపంగా వర్గీకరించబడింది?

A. తృతీయ ✓

B. ద్వితీయ

C. ప్రాథమిక

D. నాల్గవ

Q24 General Awareness

అక్టోబర్ 2025లో టర్కీలో కనుగొనబడిన T-ఆకారపు స్తంభం ఏ చారిత్రక కాలానికి సంబంధించి ప్రాముఖ్యతను కలిగి ఉంది?

A. లోహ యుగం

B. కాంస్య యుగం

C. నవీన శిలా యుగం ✓

D. మధ్యయుగం

Q25 General Awareness

మయోనైజ్ (Mayonnaise) అనేది ఏ ప్రక్రియ ద్వారా తయారు చేయబడుతుంది?

A. ఎమల్సీకరణ ✓

B. ఆక్సీకరణం

C. కారమెలైజేషన్

D. మెయిలార్డ్ చర్య

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q26 General Awareness

నవంబర్ 2025లో దుబాయ్‌లో జరిగిన 11వ ప్రపంచ హరిత ఆర్థిక సదస్సు యొక్క ప్రధాన ఇతివృత్తం ఏమిటి?

A. సుస్థిర భవిష్యత్తు (Sustainable Future)

B. సాంకేతిక పరిజ్ఞానంతో ముందంజ (Leading with Technology)

C. ప్రభావం కోసం ఆవిష్కరణలు (Innovating for Impact) ✓

D. ఇప్పుడే వాతావరణ చర్య (Climate Action Now)

Q27 General Awareness

ఆర్టికల్ 39A క్రింద ఉచిత న్యాయ సహాయం అందించడం పరోక్షంగా ఏ పీఠిక లక్ష్యాన్ని ప్రోత్సహిస్తుంది?

A. గణతంత్ర

B. సార్వభౌమాధికారం

C. న్యాయం ✓

D. లౌకికవాదం

Q28 General Awareness

ఈ క్రింది వాటిలో భౌగోళిక కారకాల ఆధారంగా అత్యధిక జన సాంద్రతను కలిగి ఉందని మీరు అనుకునే ప్రాంతం ఏది?

A. భారతదేశంలో గంగా నదీ పరీవాహక ప్రాంతం ✓

B. ఆఫ్రికాలోని సహారా ఎడారి

C. కెనడియన్ ఆర్కిటిక్ టండ్రా

D. బ్రెజిల్లోని అమెజాన్ వర్షారణ్యాలు

Q29 General Awareness

సరళీకరణ తర్వాత భారత పరిశ్రమలో పోటీని పెంచిన నిర్మాణాత్మక మార్పు ఏది?

A. పారిశ్రామిక సంరక్షణ

B. MNCల ప్రవేశం ✓

C. ప్రభుత్వ గుత్తాధిపత్యాలు

D. ధరల నియంత్రణలు

Q30 General Awareness

భారతదేశంలోని ఈ క్రింది ఏ జాతీయ జలమార్గం(National Waterways) పై 'ఫరక్కా'(Farakka) ఫ్లోటింగ్ టెర్మినల్ ఉంది?

A. జాతీయ జలమార్గం 5

B. జాతీయ జలమార్గం 3

C. జాతీయ జలమార్గం 1 ✓

D. జాతీయ జలమార్గం 2

Q31 General Awareness

కొన్ని భారతీయ భాషలకు శాస్త్రీయ(క్లాసికల్) భాషా హోదా కల్పించడంలో ప్రధాన లక్ష్యం ఏమిటి?

A. విద్యలో ఆధునిక భాషలను భర్తీ చేయడం

B. పురాతన భాషా వారసత్వంపై పరిశోధన మరియు సంరక్షణను ప్రోత్సహించడం ✓

C. వాటిని తప్పనిసరిగా అధికారిక భాషలు చేయడం

D. ప్రాంతీయ భాషల వాడకాన్ని తగ్గించడం

Q32 General Awareness

క్యాబినెట్ మంత్రి మరియు స్వతంత్ర హోదా కలిగిన సహాయ మంత్రి మధ్య ప్రధాన తేడా ఏమిటి?

A. స్వతంత్ర హోదా కలిగిన సహాయ మంత్రి, క్యాబినెట్ మంత్రి కింద కాకుండా మంత్రిత్వ శాఖకు నాయకత్వం వహించవచ్చు. ✓

B. సహాయ మంత్రిత్వ శాఖ, క్యాబినెట్ సమావేశాలలో చేర్చబడుతుంది, కానీ ఎటువంటి ముఖ్యమైన అధికారాలను ఉపయోగించదు.

C. స్వతంత్ర హోదా కలిగిన సహాయ మంత్రి, ఎటువంటి ముఖ్యమైన అధికారాలను ఉపయోగించరు.

D. స్వతంత్ర హోదా కలిగిన సహాయ మంత్రి, ఎటువంటి నిర్దిష్ట బాధ్యతలను కలిగి ఉండరు.

Q33 General Awareness

వాతావరణ-స్థితిస్థాపక జీవ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తూ, ఆకస్మిక వరదలను తట్టుకోగలిగినది అని నేషనల్ అగ్రి-ఫుడ్ బయోటెక్నాలజీ ఇన్స్టిట్యూట్ (NABI) ఒక్కాణించి పేర్కొన్న పంట రకం ఏది?

A. DRR రైస్ 100 (కమలా)

B. స్వర్ణ-సబ్1 రైస్ ✓

C. IR8 రైస్

D. పూసా డిఎస్టి రైస్ 1

Q34 General Awareness

2025లో, ప్రపంచ కార్బన్ వనరులు, సింక్‌లు మరియు ఉద్గార ధోరణుల యొక్క అత్యంత సమగ్రమైన వార్షిక అంచనాను అందించే గ్లోబల్ కార్బన్ బడ్జెట్‌ను విడుదల చేసిన సంస్థ ఏది?

A. ఇంటర్‌గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్ (IPCC)

B. ప్రపంచ వాతావరణ సంస్థ (WMO)

C. గ్లోబల్ కార్బన్ ప్రాజెక్ట్ (GCP) ✓

D. UN పర్యావరణ కార్యక్రమం (UNEP)

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q35 General Awareness

ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను (SDGs) భారతదేశం ఏ సంవత్సరంలో స్వీకరించింది?

A. 2011
B. 2012
C. 1992
D. 2015 ✓

Q36 General Awareness

ఓపెన్ సెషన్ నిర్వహిస్తున్నప్పుడు ఏ పవర్ మోడ్ అతి తక్కువ విద్యుత్తును ఉపయోగిస్తుంది?

A. స్లీప్ ✓
B. హైబర్నేట్
C. స్టాండ్బై
D. యాక్టివ్ మోడ్

Q37 General Awareness

క్రింది వాటిలో, మహాత్మా గాంధీని సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఉపసంహరించుకోవడానికి ప్రేరేపించిన సంఘటన ఏది?

A. రౌలట్ చట్టం యొక్క సస్పెన్షన్
B. చౌరీ-చౌరా సంఘటన ✓
C. అలిపోర్ బాంబు కేసు
D. ఖిలాఫత్ ఉద్యమం ఉపసంహరణ

Q38 General Awareness

ఈ క్రింది వాటిలో వేదోత్తర సమాజం (later Vedic society)లో వైశ్య వర్ణం యొక్క విధి ఏది?

A. తాబేదారు వర్గం
B. పాలక వర్గం
C. ఆచార వ్యవహారాల నిపుణులు
D. ఉత్పత్తిదారుల వర్గం ✓

Q39 General Awareness

భారత రాజ్యాంగంలోని అధికరణం 243Y ప్రకారం, మున్సిపాలిటీలకు సంబంధించిన సిఫార్సులను ఆర్థిక సంఘం ఎవరికి సమర్పిస్తుంది?

A. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి(చీఫ్ సెక్రెటరీ)
B. రాష్ట్ర ఆర్థిక మంత్రి
C. భారత రాష్ట్రపతి
D. రాష్ట్ర గవర్నర్ ✓

Q40 General Awareness

మార్చి 1931 నాటి గాంధీ-ఇర్విన్ ఒప్పందం/పాక్ట్ ప్రకారం, భారత జాతీయ కాంగ్రెస్ ఏ ప్రధాన ప్రజా ఉద్యమాన్ని(mass movement) ఉపసంహరించుకోవడానికి అంగీకరించింది?

A. శాసనోల్లంఘన ఉద్యమం ✓
B. సహాయ నిరాకరణ ఉద్యమం
C. క్విట్ ఇండియా ఉద్యమం
D. స్వదేశీ ఉద్యమం

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

General Awareness

40 Questions • Answer Key

Q1 General Awareness

నవంబర్ 13, 2025 ఉత్తర్వుల ప్రకారం జాతీయ ఉద్యానవనాలు మరియు అభయారణ్యాల సమీపంలో గనుల తవ్వకం కార్యకలాపాలను సుప్రీంకోర్టు ఎందుకు ప్రమాదకరమైనవిగా పరిగణించింది?

A. ఎందుకంటే అవి స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంచుతాయి

B. ఎందుకంటే అవి వన్యప్రాణులకు ప్రమాదకరమైనవి. ✓

C. ఎందుకంటే అవి పర్యాటకాన్ని పెంచుతాయి

D. ఎందుకంటే అవి నీటి వనరులను సృష్టిస్తాయి.

Q2 General Awareness

మిగిలిన కణంతో కమ్యూనికేట్ చేయడానికి DNA అణువులు ఉపయోగించే ఇంటర్‌మీడియరీ:

A. miRNA

B. mRNA ✓

C. rRNA

D. tRNA

Q3 General Awareness

మనామాలో తన 46వ శిఖరాగ్ర సదస్సును ముగించి, రాజకీయ, భద్రత మరియు ఆర్థిక అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయాలనే నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ 'సఖిర్ డిక్లరేషన్' (Sakhir Declaration)ను ఆమోదించిన సంస్థ ఏది ?

A. అరబ్ లీగ్

B. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (OIC)

C. గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (GCC) ✓

D. ఐక్యరాజ్యసమితి (UN)

Q4 General Awareness

ఉమ్మడి జాబితా అంశంపై రాష్ట్ర శాసనసభ ఆమోదించిన చట్టం పార్లమెంటరీ చట్టంతో విభేదించినప్పుడు, చట్టపరమైన ఫలితం ఏమిటి?

A. రాష్ట్ర చట్టానికి రాష్ట్రపతి సమ్మతి లేకపోతే కేంద్ర చట్టం రాష్ట్ర చట్టాన్ని కొట్టివేస్తుంది(ఓవర్‌రైడ్ చేస్తుంది) ✓

B. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఈ విషయం పరిష్కరించబడుతుంది.

C. రాష్ట్ర చట్టం స్వయంచాలకంగా కేంద్ర చట్టాన్ని కొట్టివేస్తుంది(ఓవర్‌రైడ్ చేస్తుంది)

D. రాష్ట్ర చట్టాన్ని రద్దు చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకు ఉంటుంది.

Q5 General Awareness

ఆర్థిక మౌలిక సదుపాయాలు అభివృద్ధికి దోహదపడే ఒక ప్రత్యక్ష మార్గం ఏమిటి?

